తొలి సమయం
మంగళవారం , 17 - 2 -2026

## మాస్ లైన్ పార్టీకి రాజీనామా చేసి సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చేరిక





**తొలి సమయం కొత్తగూడ. 16 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండల కేంద్రంలోని పార్టీ సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో మాస్ లైన్ పార్టీకి చెందిన మండల నాయకులు కా. ఐత శ్రీరాములు, కొనకటి చిన కొమరయ్య, అలుగోజు వెంకన్నలు ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేసి సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ నాయకుడు కా. గోపన్న మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ప్రజా పంథాలో నడుస్తున్న న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తోందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం కట్టుబడి పని చేస్తున్న ఈ పార్టీలో చేరడం ఆనందకరమని తెలిపారు. అనంతరం కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు, కార్యకర్తలు కా. జీవన్, సాంబరాజు, రాయమల్లు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవిని శాలువాతో సన్మానం



**తొలి సమయం, వనపర్తి ఫిబ్రవరి 16**

డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వనపర్తి జిల్లా మున్సిపల్ చైర్మన్ గా మిడిదొడ్డి మాధవి నియామకం కావడంతో సోమవారం రోజు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారిని శాలువాతో సన్మానించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ... వార్డుల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా మీ వంతు సేవలు అందిస్తూ, ముందుకు కొనసాగాలని మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవికి సూచించారు. విధులను అభివృద్ధి పరుస్తూ వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్ది కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వీధుల్లో ఎలాంటి సమస్య ఉన్న తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, వనపర్తి మండల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు సహదేవుడు, సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి, అబ్దుల్లా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు దిండిగాల రాజేందర్



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 16**

ఇల్లందు మున్సిపాలిటీ కి జరిగిన ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన విజయం సాధించిన దండు సారయ్య , శ్రీమతి పింగళి అనూహ్య మరియు శ్రీమతి . పాబోలు స్వాతి గార్లు , ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా , వారికి , వారి వారి ఇండ్ల వద్దకు వెళ్లి శాలువా కప్పి పూల మాల వేసి సత్కారించి శుభాకాంక్షలు తెలియచేయుట జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీహితులు దిండిగాల రాజేందర్ , ఎస్. రంగనాథ్ , ఎం. డి జబ్బార్ , సిలివేరు సత్యనారాయణ, అబ్దుల్ నభి , జె కె శ్రీను , వసంత రావు , ఎస్.కె. ఘాజీ , ఎం డి. జాఫర్ , డెరంగుల పోశం , తదితరులు పాల్గొనడం జరిగినది .

## తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాస, ధ్యాసగా సాగిన కె.సి.ఆర్ పోరాటం

**తొలి సమయం, వనపర్తి ఫిబ్రవరి 16**




చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కె.సి.ఆర్ తెలంగాణ అస్తిత్వం, అభివృద్ధి ధ్యేయంగా సాగిన సుపరిపాలన. ఘనంగా కె.సి.ఆర్ ముందస్తు జన్మదిన వేడుకలు. గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ జాతిపిత 72వ ముందస్తు జన్మదిన వేడుకలు పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, కౌన్సిలర్స్ శ్రీకర్ గౌడ్, మురళీ సాగర్, అయేషా సిద్ధిఖీ, మాట్లాడుతూ 14ఏండ్ల ప్రజాస్వామ్య ఉద్యమం సాగించి 10ఏండ్ల సుపరిపాలన సాగించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. దేశ చరిత్రలో సంక్షేమ పథకాలు రైతు బంధు, ఆసరా పింఛన్లు కె.సి.ఆర్ కిట్టు, కంటి వెలుగు, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, బతుకమ్మ పండుగ చీరలు, దళిత బంధు దేశ రాజకీయాలలో సంచలన సృష్టించాయని అన్నారు. కెసిఆర్‌కి ముందు కె.సి.ఆర్ తర్వాత అన్న విధంగా అభివృద్ధి సాగిందని కోటి ఎకరాలకు సాగు నీళ్లు అందించి రైతు భాంధవుడుగా పేరుతెచ్చుకున్నారని జిల్లాలు ఏర్పాటు చేసి ప్రజల పరిపాల సౌలభ్యం కల్పించారని అందుకే ప్రజలు మళ్ళీ కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో జాత్రు నాయక్, గులాం ఖాదర్ ఖాన్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, నీలస్వామి, జోహెబ్ హుస్సేన్, నందిమల్ల. రమేష్, వెంకట్ సాగర్, బొబ్బిలి. ప్రేమ్ కుమార్ గౌస్, గంధం. విజయ్, హరీఫ్, ఫజల్, చిట్యాల. రాము, గాలి గల్ల క్రాంతి కుమార్, స్టార్. రహీమ్, ఇమ్రాన్, ముని కుమార్, శిరీవాటి. శంకర్, మెకానిక్ . శ్రీనివాసులు, ఉందేకోటి. శివ, పోతులపల్లి. రాజు, చిలుక. సత్యం, బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.

## కొత్తగూడెం మేయర్ చైర్మన్ పదవి కైవసంపై సంబరాలు



**తొలి సమయం, వనపర్తి; ఫిబ్రవరి, 16.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని సిపిఐ దక్కించుకోవడంపై వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ లో సాయంత్రం బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ తో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తులో 15 డివిజన్లు, వైస్ చైర్మన్ పదవి కోరితే ఇవ్వకుండా నిరాకరించి రాష్ట్ర కార్యదర్శి కూనం సాంబశివరావు అవమానించారన్నారు. చాలెంజ్ గా తీసుకొని సొంతంగా పోటీ చేసి 22 డివిజన్లో గెలవటమే గాక ఏకంగా మేయర్ స్థానాన్ని దక్కించుకొని సిపిఐ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది అన్నారు. సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా 42 కౌన్సిలర్ డివిజన్ స్థానాలను దక్కించుకొని కమ్యూనిస్టులకు కాలం చెల్లిందనేవారికి సవాల్ విసిరిందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో కోట్ల రూపాయల కుమ్మరించి ప్రలోభాలు పెట్టిన లొంగకుండా సిపిఐ ఎర్రజెండా బిడ్డలకు ఓటేసి గెలిపించిన కొత్తగూడెం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పొత్తులో సీట్లు అడిగితే నిరాకరించిన కాంగ్రెస్ సత్తా చాటాక అధికారం కోసం సిపిఐ తో పొత్తుకు ముందుకు వచ్చింది అన్నారు. సిపిఐ తోక పార్టీ అని మాట్లాడిన బిఆర్ఎస్ నేతలు మేయర్ పదవికి పోటీలో ఉంటే మద్దతు ఇస్తామని ముందుకు రావడం సిపిఐ సత్తాకు నిదర్శనం అన్నారు. కొత్తగూడెం విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో జిల్లాలో బలాన్ని పెంచుకొని రానున్న ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలవాలన్నారు సీనియర్ నేత మాజీ సర్పంచ్ కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ సిపిఐ నేతలు రమణ, శేఖర్ ,శివ, విజయుడు, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కార్యదర్శి జయమ్మ, ఏఐపీఎస్ఓ జిల్లా కన్వీనర్ శివ, వెంకటమ్మ, రూప, జ్యోతి, గాయత్రి, సుప్రియ, విజయలక్ష్మి, శాన్వి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును ఖండించిన పుట్ట ఉపేందర్ యాదవ్



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 16**

ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి పుట్ట ఉపేందర్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ ఇల్లెందు మండల అధ్యక్షులు కేసీఆర్ కి ఇచ్చిన సిట్ నోటీసులో ఖమ్మంలో ధర్నా చేస్తున్న పగడాల నాగరాజు మరియు అతని అనుచరులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి అధికార పార్టీ ఈల ఆక్రమ కేసులు పెట్టుకుంటూ పోతే రేపు జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేషన్ ఎన్నికలలో అధికార పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు. కావాలని ఒక బీసీ బిడ్డ నాగరాజ్ ని కక్షపూరితంగా కేసు పెట్టి జైల్లో పెట్టడం పై బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు వెంటనే పగడాల నాగరాజు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలంలో నాగరాజు పై అక్రమ కేసులు పెట్టి రెండుసార్లు జైల్లో పెట్టినారు వెంటనే తమ తీరును మార్చుకోకపోతే రానున్న ఎన్నికలలో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతారు ఈ విలేకరుల సమావేశంలో వీర్ల సురేష్ యాదవ్ ,వజ్జా లక్ష్మీనర్సు దొర నవీన్ యాదవ్ బుగ్గ వెంకటేశ్వర్లు దొర పొన్నాల అనిల్ చారి , మురళీ కార్తీక్, వెంకటేశ్వర్లు రపి ,తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**తొలి సమయం. కొత్తగూడ 16 ఫిబ్రవరి 2026**



కొత్తగూడ మండలంలోని ముస్మి గ్రామ పంచాయతీ తండాలో సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తండా అంతటా ఉత్సవ వాతావరణం నెలకొని, యువత నుంచి పెద్దల వరకు అందరూ భారీగా పాల్గొన్నారు. ముస్మి సర్పంచ్ భానోత్ దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సమిష్టిగా విజయవంతం చేశారు. సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భానోత్ దేవేందర్ మాట్లాడుతూ, తండాలో సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం మన మంత్రివర్యులు సీతక్క దృష్టికి విషయం తీసుకెళ్లి అవసరమైన నిధులు సాధించేందుకు కృషి చేస్తామని యువతకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తండా అభివృద్ధికి ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. యూత్ అధ్యక్షులు మాలోత్ వీరన్న కృషితో ముస్మి సేవలాల్ యూత్ ఆధ్వర్యంలో "సేవలాల్ జయంతి భోగ్ బండారు" కార్యక్రమాన్ని తొలిసారిగా తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో యువత కీలక పాత్ర పోషించింది. గ్రామంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించేలా నిర్వహించిన ఈ జయంతి వేడుకలు తండా ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనహృదయ నాయకునికి జన్మదిన వేడుకలు



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 16**

జనహృదయ నాయకులు, వనపర్తి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, టిపిసిసి బిసి విభాగం ఉపాధ్యక్షులు శ్రీ యం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన. శ్రీరంగాపూర్ మండల బీసీ పొలిటికల్ జేఏసీ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపాలిటీలో ఇద్దరిని సర్దుబాటు చేసిన ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్





**తొలి సమయం మరిపెడ ఫిబ్రవరి 16:**

మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గా విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి. వైస్ చైర్ పర్సన్‌గా కాలం సునీత రవీందర్ రెడ్డి ప్రమాణస్వీకారం.

## కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం





**తొలి సమయం కేసముద్రం ఫిబ్రవరి 16 :**

కేసముద్రం మునిసిపాలి టీ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బానోత్ సునీత, వైస్ చైర్ పర్సన్‌గా అల్లం రమ గా నియమితులయ్యారు

## చైర్మన్ పదవి తనకు రాలేదనే మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పదవికి రాజీనామా



**తొలి సమయం, వనపర్తి, ఫిబ్రవరి 16**

చైర్మన్ పదవి తనకు రాలేదనే మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పదవికి రాజీనామా ను ఆర్డీవో సమర్పించిన చీర్ల రజిని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చీర్ల చందర్.

## నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సలర్ లతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమావేశం

- 1,22 వార్డులకు చెందిన ఇండిపెండెంట్ కౌన్సలర్స్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోనికి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 16**

ఇల్లందు పురపాలక ఎన్నికలో భాగంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సలర్స్ తో సమావేశం నిర్వహించి,పార్టీ అదిష్టానం ప్రకటించిన అభ్యర్థికి చైర్మెన్ ప్రక్రియ ఏకగ్రీవం చేయాలని తెలియజేసి నూతనంగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలుపొందిన సైదిమియా,కిరణ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోనికి ఆహ్వానించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉదయం 11 గంటలకు ఇల్లెందు నూతన పురపాలకవర్గం ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలియజేశారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా

- కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కనుకుంట్ల శ్రీనివాస్



**తొలి సమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 16 :**

మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన కనుకుంట్ల శ్రీనివాస్ సోమవారం కార్పొరేటర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తనను కలిసిన కార్యకర్తలతో కేకే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## డంపింగ్ యార్డ్ మార్పు కోసం ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన గ్రామ సర్పంచ్



**తొలి సమయం శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 16**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో స్కూల్ సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులుకలుగుతున్నందువల్ల విద్యార్థుల కోరిక మేరకు ఉపాధ్యాయుల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ స్పందించి ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ ను వేరే దగ్గరికి మార్చమని మండల ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరగొని భారతీ ఎల్లా గౌడ్ గ్రామ ఉపసర్పంచ్ సామేలు మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు పాల్గొన్నారు. సూరగొని భారతి గ్రామ సర్పంచ్ వెంకటాపూర్.

## విషాదంలో అండగా నిలిచిన సహాయోగ్ ఫౌండేషన్

**తొలి సమయం కొత్తగూడ 16 ఫిబ్రవరి 2026**



రాజేశ్వరరావు పల్లి గ్రామానికి చెందిన కిసారి రాజకుమార్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకున్న సహాయోగ్ ఫౌండేషన్ వారు పరార్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సహ యోగ్ ఫౌండేషన్ బాధ్యులు బండి రంజిత్, ననుబోతుల లింగన్న, నాలి భరత్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్న ఆయన కుటుంబం ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భార్య నవ్యతో పాటు ఒక సంవత్సరం వయస్సు గల చిన్నారి పాప ఉన్న ఈ కుటుంబం ప్రస్తుతం భావోద్వేగ దుఃఖంతో పాటు ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంటోంది. ఈ క్లిష్ట సమయంలో సహాయోగ్ ఫౌండేషన్ ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకుంది. ఫౌండేషన్ తరఫున కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నవ్యకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. చిన్న సహాయం అయినప్పటికీ, అది నవ్యకు ఒక ధైర్యం, ఒక ఆదరణ, ఒక కొత్త ఆశను నింపింది. సేవాభావంతో స్పందించిన ఈ ముగ్గురి మానవత్వాన్ని గ్రామస్తులు అభినందించారు. ఇలాంటి సహాయ హస్తాలు మరెందరికో ఆదర్శంగా నిలవాలని స్థానికులు ఆకాంక్షించారు.

## గుండం జాతరలో సేవా స్ఫూర్తి చాటిన ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్



**తొలి సమయం కొత్తగూడ 16 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలంలోని ప్రాచీన గుండం శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న గుండం జాతర భక్తుల రద్దీతో కళకళలాడుతోంది. శివనామస్మరణలతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ పవిత్ర సందర్భంగా ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరత్, అజ్మీర్‌ల నేతృత్వంలో సేవా కార్యక్రమంగా భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రేమతో, వినయంతో పండ్లు అందజేస్తూ సేవాభావాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరస్పర సహకారం, మానవత్వం మరింత బలపడుతాయని ఆయన పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడమే అనే సంకల్పంతో నిర్వహించిన ఈ



కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. జాతర సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తులకు ఉపశమనం కలిగించడమే కాకుండా, సమాజంలో సేవాస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయి. జాతర వేడుకలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహంతో వైభవంగా కొనసాగుతున్నాయి.

## శ్రీ గుంజేడు ముసలమ్మ మహా జాతర మంత్రి సీతక్క పోస్టర్ ఆవిష్కరణ



**తొలి సమయం కొత్తగూడ 16 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ ముసలమ్మ తల్లివారి మహా జాతర పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వైభవంగా నిర్వహించే ఈ జాతర ప్రాంతీయ భక్తుల విశేష ఆకర్షణగా నిలుస్తోంది. తోలెం వారి ఇలవేల్పు, కొంగు బంగారంగా పరిగణించే ముసలమ్మ తల్లివారి జాతర ఈ సారి కూడా భారీ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఎండోమెంట్ అధికారి అనిల్ కుమార్ అన్నారు. జాతర పోస్టర్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి మరియు ఆర్ & బి శాఖల మంత్రివర్యులు డాక్టర్ సీతక్క గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె జాతర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. జాతర కార్యక్రమాల వివరాలు: మార్చి 4న (బుధవారం): ముత్యాలమ్మ తల్లికి బోనాలు చెల్లింపు కార్యక్రమం. 5వ తేదీ అమ్మవారిని వనం నుండి గద్దెపైకి ఘనంగా తీసుకురావడం. 6వ తేదీ భక్తులు మొక్కులు చెల్లిం చుకొని, అనంతరం అమ్మవారిని తిరిగి వనప్రవేశం చేయడం. ఈ కార్యక్రమంలో శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయ ఇంచార్జ్ ఈవో అనిల్ కుమార్ గారు, ప్రధాన పూజారి తోలెం చిన్న నర్సయ్య గారు, తోలెం వెంకటేశ్వర్లు గారు, తోలెం వెంకన్న గారు, తోలెం కిరణ్ కుమార్ గారు, తోలెం రాంబాబు గారు, తోలెం నవీన్ గారు, ఆలయ సిబ్బంది బట్టు వెంకన్న గారు పాల్గొన్నారు. అలాగే గుంజేడు సర్పంచ్ తోలెం అనంతరావు గారు, నూతనంగా నియమితులవుతున్న చైర్మన్ బుర్కా నరేందర్ గారు, పెదకాస్ మల్లేష్, బీజ్జ సందీప్ తదితరులు హాజరయ్యారు. జాతర సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను విజయవంతం చేయండి



**సంకా బద్రినారాయణ**

**జిల్లా అధ్యక్షులు**

**తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి16:**

విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం మహబూబాబాద్ లో రేవాజిల్లా అధ్యక్షులు సంకా. బద్రి నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంకా. బద్రి నారాయణ గారు, గౌరవ అధ్యక్షులు సోమ .గోవర్ధన్ గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నాడు ధర్నా చౌక్, ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని అన్నారు. ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుటకు సహకరించాలని కోరినారు. ఇప్పటికీ 66 మంది మరణించడం బాధాకరం అదేవిధంగా ఈరోజు మరణించిన వెంకటేశ్వర నాయక్ జూనియర్ లెక్చరర్ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించనైనది అనంతరం మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో, మానసిక వేదనతో వైద్య ఖర్చులు అందక మరణించినారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రిటైర్డ్ అయినా వారికి వెంటనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినారు, అయినా ఇప్పటివరకు మాకు రావలసిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా మేం దాచుకున్న మా డబ్బులను ఇతర కార్యక్రమాలకు వినియోగించడం రిటైర్డ్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుంది అనారోగ్య కారణాలతో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని సాకడం చాలా కష్టతరంగా ఉంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కానీ ఈ రాతి గుండె ప్రభుత్వం మన సమస్య పట్ల పట్టనట్లు వ్యవహరిస్తుంది, ఇకమీదట ఎవరు కూడా మరణించ కుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ సమావేశంలో గుదే. చంద్రమౌళి, రావుల నిరంజన్ రెడ్డి, సుంకరి వెంకటేశ్వర్లు, కోల. దర్గయ్య, మైసయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు, బైరి. జనార్ధన్, ప్రవీణ్ కుమార్ పి. విజయ్ కుమార్ మొదలవారు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా



**తొలి సమయం, ఇల్లందు;ఫిబ్రవరి, 16.**

ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక రేపటికి వాయిదా పడింది అధికారిక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల విషయం ఒక కొలిక్కి రాకపోవడం గెలిచిన కౌన్సిలర్లు సమయానికి హాజరు కాకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేశారు.

## వెన్నం రాఘవేంద్ర రెడ్డికి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి 16**

మాజీ రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి- విజయ్ కాంత్ రెడ్డి ల తండ్రి వెన్నం రాఘవేంద్ర రెడ్డి మృతికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి .. సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం 6 రోజు కావడంతో రెడ్యాల గ్రామంలో రాఘవేంద్ర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి,. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. బిగ్ టీవీ ఛైర్మన్ విజయ్ వెన్నంకు, శ్రీకాంత్ రెడ్డి ల వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ హన్మకొండ అధ్యక్షుడు నాయిని లక్ష్మరెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడుకూర వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో మానవత్వం చాటిన మహిళా కానిస్టేబుల్ శివాని

**తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 16**



పెబ్బేరు ప్రజాస్వామ్య పండుగలో ఓ చిన్న మానవత్వ క్షణం అందరి హృదయాలను తాకింది. పెబ్బేరు మున్సి పాలిటీ కేంద్రంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్‌గా ఎన్నికైన భాగ్యలక్ష్మి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన వేళ, అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ శివాని చూపిన సేవా భావం అందరినీ ఆకట్టుకుంది. ప్రమాణ స్వీకారా నికి వచ్చిన ఒక చిన్నారి తన తల్లితో కలిసి కార్యక్రమానికి హాజరైంది. సభలో జన సమ్మర్థం, కోలాహలం మధ్య చిన్నారి అసౌకర్యంగా ఉండటాన్ని గమనించిన కానిస్టేబుల్ శివాని, విధుల్లో ఉన్నప్పటికీ మానవత్వాన్ని ముందుకు తెచ్చారు. ఆ చిన్నారిని ఆప్యాయంగా ఆలింగనం చేసి, కొద్దిసేపు ఆదరిస్తూ తల్లికి సహాయం చేశారు. ఈ దృశ్యం అక్కడున్న వారిని కదిలించింది. పోలీసు విధుల్లో కఠినత్వం మాత్రమే కాకుండా, మానవత్వం కూడా ఉంటుందనే విషయాన్ని శివాని తన చర్యతో చాటిచెప్పారు. ప్రజల భద్రతే కాకుండా, వారిభావోద్వేగాలకు కూడాఅండగానిలబడగలమని నిరూపించారు. సోషల్ మీడియాలో ఈ సంఘటనపై ప్రశంసలువెల్లువెత్తుతున్నాయి. “ఖాకీకి మానవత్వం కలిసొస్తే ఇలానే ఉంటుంది” అంటూ పలువురు అభినందిస్తున్నారు.

## ముందస్తుగా వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ వేట

**ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ అధ్యాపకులు**



**తొలి సమయం పెబ్బేరు ఫిబ్రవరి 16**

పెబ్బేర్ మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం జూన్ నెల లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు, కళాశాల అధ్యాపకులు పెబ్బేరు మండలంలోని రంగాపురం జిల్లా ఉన్నత పాఠశాల వెళ్లి , అక్కడి పాఠశాల 10వ తరగతి విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ, మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ ఈ సి, ఇంగ్లీష్ మీడియం మరి తెలుగు మీడియం లో కోర్సులు ఉన్నాయని తెలుపుతూ, మా కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి అడ్మిషన్ ఫీజు ఉండదు, ప్రభుత్వం నుండి ఉచిత పాఠ్యపుస్తకాలుఇవ్వబడును, స్కాలర్షిప్లు ఇవ్వబడును, మీకు చదువుకోవడానికి సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని, సీసీ కెమెరాల కింద పర్యవేక్షణ ఉంటుందని, డిజిటల్ తరగతుల బోధన సౌకర్యం ఉందని, సైన్స్ విద్యార్థులకు జేఈఈ, మెయిన్స్, నీట్ , ఎంసెట్ , అలాగే ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ క్లాసులు డిజిటల్ క్లాసులు ఉంటాయని కృష్ణయ్య తెలుపుతూ, మీరు మా కళాశాలలో చేరాలని మీ భవిష్యత్తును ఉన్నతిగా తీర్చిదిద్దుతామని అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా మా కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు , సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, జాకీర్ హుస్సే, ఈశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు ,గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.